నేడు సన్నాహక సమావేశం

- జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి

మాట్లాడుతున్నమా జీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, ఏప్రిల్21 : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం జడ్చర్లలోని చంద్రాగార్డెన్‌లో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం జడ్చర్లలోని ఆయన స్వగృహంలో ముఖ్య నాయకులతో మాట్లాడారు. సన్నాహక సమావేశానికి ఏర్పాట్లు, కార్యకర్తల తరలింపుపై సూచనలు చేశారు. ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డితో పాటు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు హాజరవుతారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బాధితకు టుంబాన్ని పరామర్శిస్తున్న మాజీఎమ్మెల్యేఆ లవెం కటేశ్వర్‌రెడ్డి

మూసాపేట, ఏప్రిల్ 21 : అడ్డాకుల మండల రిపోర్టర్ బాలస్వామి తల్లి గొల్ల నక్క చెన్నమ్మ గుండెపోటుతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మృతురాలి ఇంటికి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆల వెంట జెడ్పీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, ఇంద్రయ్యసాగర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, కృష్ణారెడ్డి, తిరుతపయ్య, చల్మారెడ్డి, దేవేందర్ రెడ్డి, శివరాములు తదితరులు ఉన్నారు.

సేవాభావాన్ని అలవర్చుకోవాలి

మక్తల్‌లో అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ అర్బన్, ఏప్రిల్ 21: మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఉచిత అంబలి కేంద్రాన్ని ఆదివారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. నిర్వాహకులు కొత్త సూగయ్య, రత్నమ్మ పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ 25 ఏండ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ నిర్వాహకులు సూర్యనారాయణగుప్తా, శ్రీనివాస్ గుప్తా, జగదీష్ గుప్తాను అభినందించారు. కార్యక్రమంలో కొత్త నర్సిములు గుప్తా, డా.కిరణ్, బాలక్రిష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, గోపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కట్టా సురేశ్, కోళ్ల వెంకటేశ్, గోలపల్లి నారాయణ, కావలి తాయప్ప, లక్ష్మణ్, నీలప్ప, రహీం పటేల్, రవికుమార్, కల్లూరి గోవర్ధన్, చందాపూర్ రాములు పాల్గొన్నారు.

Before the Hon'ble Arbitrator /
Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.61 of 2023

Between
SHRIRAM RAGHAVENDRA CHITS
BR. Mahabubnagar ... Disputant
And
T. Rajendar Reddy and others ... Opponents

NOTICE

To
1)T. Rajendar Reddy, S/o Thurupu Ranga Reddy, aged 47 years, Occ: Sri Venkateshwara Agencies, R/o H.No.1-41, Mirjapur (V), Kosgi (M), Narayanapet (D).
2) Mallela Srilatha W/o T. Rajendar Reddy, aged 37 years, Occ: Teacher, O/o Z.P.H.S Musrifa (V), Kosgi (M), Narayanapet (D), R/o H.No.1-41, Mirjapur (V), Kosgi (M), Narayanapet (D).
3) Vislavath Hanmanthu, S/o V. Devja Naik, aged 45 years, Occ: Teacher, O/o Z.P.H.S. Musrifa (V), Kosgi (M), Narayanapet (D), R/o H.No.8-3, Lakkaipally Thanda of Pallerla (V), Maddur (M), Narayanapet (D).
Opponents No.1 to 3

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 27-04-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

భూత్పూర్, ఏప్రిల్ 21 : అన్నివర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని గద్వాల జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. ఆదివారం భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లో కురుమ యాదవులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ప్రజల ను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని, గతంలో మంత్రిగా ఉండి ఒరుగబెట్టిందేమీ లేదన్నారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నరేందర్, ఆనంద్, పవన్, మశ్చందర్, శేఖర్, జహంగీర్ పాల్గొన్నారు.

ప్రచార అనుమతికి 'సువిధ'

పోటీలో ఉన్న అభ్యర్థులకు నామినేషన్ అనుమతి ప్రక్రియలో సహాయ పడేందుకు అభివృద్ధి చేసిన అప్లికేషన్ ఇది. సువిధ యాప్‌లో అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొని వారి ఆధారాలతో లాగిన్ కావాలి. తమ నామినేషన్లను శ్రీధర్ యాప్‌లో పొందుపరచిన తర్వాత వారి నామినేషన్ల అనుమతి చూడవచ్చు. సువిధ క్యాండిడేట్ యాప్ అభ్యర్థులకు అనేక ఇతర ఫ్యూచర్లు అందిస్తుంది. ప్రచారానికి అవసరమైన అనుమతులను సైతం సువిధ ద్వారా 24 గంటల ముందే పొందే అవకాశాన్ని ఎన్నికల సంఘం ఇందులో కల్పించింది.

పార్లమెంట్ ఎన్నికల్లో.. స్మార్ట్ యాప్స్

- పారదర్శకతే లక్ష్యంగా అమల్లోకి..
- యాప్‌ల ద్వారా వేగంగా ఫిర్యాదుల పరిష్కారం
- సద్వినియోగం చేసుకోవాలంటున్న కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు

మక్తల్ టౌన్, ఏప్రిల్ 21: 17వ పార్లమెంట్ ఎన్నికలు దేశవ్యాప్తంగా జరుగుతున్న నేపథ్యంలో ఈసారి పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎన్నికల ప్రక్రియలో పౌరుల భాగస్వామ్యం పెంచేందుకు వివిధ రకాల మొబైల్ యాప్‌లను ప్రవేశపెట్టింది. సువిధ, కేవైసీ, సి – విజిల్, అబ్జర్వర్, సాక్ష్యం, ఓటర్ హెల్ప్ వంటి యాప్లతో పాటు నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్‌ను సైతం కేంద్ర ఎన్నికల సంఘం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎన్నికలకు సంబంధించిన సమాచారం, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు, ఎన్నికల నియమావళి, ఓటర్లకు అవసరమైన సాయం, ఎన్నికల ఖర్చులు, పోలింగ్ కేంద్రాల వివరాలు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల సమాచారం తెలుసుకునేందుకు ఈ యాప్‌లను ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టింది. ఇవి ప్రతి ఆండ్రాయిడ్ మొబైల్‌లో ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకున్నది.

ఓటర్ హెల్ప్..

ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా వివరాలు, ఎలక్ట్రోరల్ రోల్‌లో ఓటర్ పేరు సెర్చ్ చేయడం, ఓటు వేసేందుకు అర్హత ఉందో లేదో నిర్ధారించేందుకు ఈ యాప్ ను ఉపయోగించవచ్చు. డిజిటల్ ఫొటో ఫొటోస్లిప్ డౌన్‌లోడ్ చేసుకునే విధంగా, ఎన్నికలకు సంబంధించిన వార్తల అప్‌డేట్ పొందవచ్చు.

కేవైసీ..

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పూర్తి వివరాలు తెలుసుకునేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. క్రిమినల్ కేసులు, వాటి స్థితి, నేరాల స్వభావం వంటి వివరాలు ఉంటాయి. నేరచరిత్ర ఉన్న అభ్యర్థులను గుర్తించేందుకు వారికి ఓటు వేయకుండా ఉండేందుకు ఈ యాప్ ఓటర్లకు సహాయపడుతుంది.

నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్..

నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ) ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఎన్నికల కమిషనర్ కు సహాయపడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఓటరు తన మొబైల్ నెంబర్‌ను ఉపయోగించి పోర్టల్‌లో ప్రొఫైల్ నమోదు చేసుకోవచ్చు. అలాగే దీని ద్వారా ఎన్నికల సంఘానికి పలు సమస్యలపై ఫిర్యాదులు చేసుకోవచ్చు. నిర్ణీత వ్యవధిలోగా ఎన్నికల అధికారి స్పందించి సమస్య పరిష్కారం చూపే విధంగా రూపొందించారు. పోలింగ్ బూత్ ఉన్నచోట ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఎన్నికల ఖర్చు అక్రమాల వంటి వాటికి సంబంధించిన ఫిర్యాదులను ఈ యాప్ ద్వారా చేయవచ్చు. సకాలంలో పరిష్కారం కూడా పొందవచ్చు. పౌరులు తమ ఫిర్యాదులు ఏ స్థాయిలో ఉన్నాయో కూడా ఈ యాప్‌లో పరిశీలించుకొని అవకాశం ఎన్నికల సంఘం కల్పించింది.

దివ్యాంగులకు 'సాక్ష్యం'

దివ్యాంగులకు తోడ్పడేలా సాక్ష్యం యాప్‌లో అనేక ఫీచర్స్ అందుబాటులో ఉంచారు. దృష్టిలోపం ఉన్న దివ్యాంగులకు వాయిస్ సహాయం అందిస్తుంది. టెక్స్ట్ స్పీచ్ సదుపాయం సైతం ఈ యాప్‌లో ఉన్నది.

అబ్జర్వర్..

ఎన్నికల కోడ్ దుర్వినియోగం, అక్రమాలకు సంబంధించిన కేసులను తెలుసుకునేందుకు వీలుగా అబ్జర్వర్లకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. దీన్ని ఉపయోగించుకునేందుకు ఎన్నికల పరిశీలకులు ముందుగా లాగిన్ క్రియేట్ చేసుకుని వారి పాస్వర్డ్‌తో సమాచారం అందించాలి.అక్రమాలను అరికట్టేందుకు ఈ యాప్ చాలా ఉపయోగపడుతుంది తమ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల సంఖ్య, రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఉన్న ప్రదేశం వంటి సమాచారం పొందవచ్చు.

నిబంధనలు ఉల్లంఘిస్తే 'సీ-విజిల్'

పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు కేంద్ర ఎన్నికల సంఘం విధించిన ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లయితే ఎన్నికల ఉల్లంఘనలపై సాక్షాలతో సహా ఈ యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయవచ్చు. ఆడియో, వీడియో, ఫొటో ఏదో ఒక రూపంలో రికార్డ్ చేసి యాప్ లో ఫిర్యాదు చే స్తే అధికారులు నిమిషాల్లో స్పందిస్తారు. 100 నిమిషాల్లో అధికారులు తప్పనిసరిగా స్పందించి, ఘటనపై తగిన చర్యలు చేపట్టేలా యాప్ రూపొందించారు. పార్టీలకతీతంగా ఎవరు కోడ్ ఉల్లంఘించినా ఫిర్యాదు చేసేలా, ఎన్నికల సమయంలో డబ్బుల పంపకాలు, ఉచితాలు, బహుమతులు అందజేయడం, రెచ్చగొట్టే ప్రకటనలు, మద్యం, మత్తు పదార్థాల పంపిణీ, ఓటర్లను వాహనాల్లో తరలించడం వంటి ఉల్లంఘనలను, వీడియో, ఫొటో, ఆడియో క్లిప్‌లను ఈ యాప్‌లలో అప్‌లోడ్ చేసే అవకాశం ఉంది. అలాగే సులభంగా వినియోగించేలా తయారు చేశారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే ఉజ్వల భవిష్యత్

పాలమూరు, ఏప్రిల్ 21: విద్యార్థులు తాము ఎంచుకున్న కోర్సుల్లో ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ రీజినల్ కోఆర్డినేటర్ డా.జి.సత్యనారాయణగౌడ్ చెప్పారు. ఆదివారం మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విశ్వవిద్యాలయ అభ్యసన కేంద్రంలో డిగ్రీ, పీజీ విద్యార్థులకు అభ్యసన విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్ల ప్రక్రియ, బోధన తరగతుల నిర్వహణ, ప్రయోగ తరగతులు, పరీక్షల నిబంధనల గురించి వివరించారు. వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, కౌన్సిలర్లు మాట్లాడుతూ కోర్సులో క్రెడిట్లు, అసైన్మెంట్ రాయడం, సమర్పించడంలో విద్యార్థులు చేసే తప్పులను ఏ విధంగా సరిదిద్దుకోవాలో సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాఠాల ద్వారా విద్య ప్రాముఖ్యతను తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది రఘువర్ధన్‌గౌడ్, ప్రసన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 21: వేసవి సెలవుల్లో క్రీడాకారులంతా సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఎండీసీఏ ఉపాధ్యక్షుడు టి. సురేశ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం జడ్చర్లలోని మినీస్టేడియం మైదానంలో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సురేశ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. క్రికెట్ క్రీడాకారులందరూ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకొని క్రికెట్‌లో ప్రావీణ్యం సంపాదించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చీఫ్‌కోచ్ కె.గోపాల కృష్ణ, జడ్చర్ల క్రికెట్ అకాడమి సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎన్నికల తర్వాత ఆరు గ్యారెంటీల అమలు



జెండా ఊపి ప్రచారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, చల్లావం శీచంద్‌రెడ్డి,

నవాబ్‌పేట, ఏప్రిల్ 21: పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలుచేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి పేర్కొన్నారు. ఎం పీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని ఫతేపూర్ మై సమ్మ దేవాలయం వద్ద మొదట వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీగల్‌పల్లి నుంచి ప్రచారం ప్రారంభించారు. కాకర్లపహాడ్, సిద్దోటం, కారుకొండ, ఇప్పటూర్, లోకిరేవు, లింగంపల్లి, నవాబ్‌పేటలో మాట్లాడారు. కార్యక్రమంలో యువజ న కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి, పార్టీ నాయకులు దుశ్యంత్‌రెడ్డి, బంగ్లా రవి, జహీర్, రాంచంద్రయ్య, భీమయ్య, భూపాల్‌రెడ్డి, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన బందోబస్తు పరిశీలన

- నారాయణపేటఎ స్పీ యోగేశ్‌గౌతమ్

తిమ్మారెడ్డిపల్లిలో ఏర్పాట్లనుప రిశీలిస్తున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

మద్దూర్ (కొత్తపల్లి), ఏప్రిల్ 21: ఈనెల 23న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా నారాయణపేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్ ఆదివారం బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ మేరకు మద్దూరులోని గ్రీన్ పాలెస్ ఫంక్షన్ హాల్‌ను, హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఏర్పాట్లకు సంబంధించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. మద్దూరులో పార్టీ కార్యకర్తల మీటింగ్‌తో పాటు కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డిపల్లిలో బావాజీ జాతర సందర్భంగా ఆలయానికి దర్శనానికి రానున్నారని తెలిపారు. ఆలయం చుట్టూ బారీకేడ్లు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పోలీసు అధికారులకు భద్రత పరమైనా సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, సీఐలు సోమనర్సయ్య, ఎస్సైలు రామ్‌లాల్, నరేశ్ ఉన్నారు.

విషజ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

వైద్యశి బిరాన్నిప రిశీలిస్తున్నఅద నపు డీఎంహెచ్‌వోశ్రీధ ర్‌రెడ్డి

భూత్పూర్, ఏప్రిల్ 21 : విషజ్వరాలపై వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదనపు డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీధర్‌రెడ్డి ఆదేశించారు. పట్టణంలోని 2వ వార్డులో విషజ్వరాల నియంత్రణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. వైద్య బృందంతో కలిసి తండాలో ఇంటింటికీ తిరుగుతూ వివరాలను తెలుసుకున్నారు. అసంక్రమిత వ్యాధులు ఈ సీజన్‌లో ఎక్కువగా ప్రభలుతాయని, వీటి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని, అదేవిధంగా ఇండ్ల మధ్య మురుగు నిల్వ ఉండకుండా, దోమలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీ హెచ్‌సీ వైద్యాధికారి అబ్దుల్ రబ్బు, సీహెచ్ వో అయూబ్‌ఖాన్, సూపర్‌వైజర్ సుధాకర్, ఏఎన్ఎం వెంకట్‌నర్సమ్మ, హెల్త్ అసిస్టెంట్లు ప్రమోద్, శ్రీనివాసులు, ఒబేద్ పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

ధన్వాడ, ఏప్రిల్ 21: మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, మక్తల్, దేవరకద్ర, షాద్‌నగర్, జడ్చర్ల, కొడంగల్, మాజీ ఎమ్మెల్యేలు రానున్నారని తెలిపారు.

25న లక్కీడిప్ ద్వారా విద్యార్థుల ఎంపిక

నారాయణపేట, ఏప్రిల్ 21: పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, మక్తల్‌లోని బాలికల పాఠశాలకు సంబంధించి 2024-25 విద్యా సంవత్సరానికి ఈనెల 25న లక్కీడిప్ తీయనున్నామని మైనార్టీ సంక్షేమశాఖ జిల్లా అధికారి రషీద్, పేట, మక్తల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు ఖాజామహబూబ్‌ఖాన్, శ్వేతారెడ్డి ఆదివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న మైనార్టీయేతర విద్యార్థులను ఎంపిక చేసి, సీట్లు కేటాయిస్తామని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు తప్పక హాజరుకావాలని పేర్కొన్నారు.

ముగిసిన మండల స్థాయి పోటీలు

విజేత జట్టుకుకప్ నుఅం దజేస్తున్న ఆర్‌కే గౌడ్

దామరగిద్ద, ఏప్రిల్ 21: మండంలోని కానుకుర్తిలో గ్రామ యువకులు నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఎన్‌బీఎస్ జట్టు గెలుపొందగా ఆ జట్టు సభ్యులకు నిర్వాహకులు ఆర్‌కే గౌడ్ కప్‌ను అందజేశారు. కార్యక్రమంలో యువకులు మోయిన్, సుదర్శన్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా వాలీబాల్ పోటీలు

తలపడుతున్న నారాయణపేట-మహబూబ్‌నగర్‌జ ట్లు

మరికల్, ఏప్రిల్ 21: ఉమ్మడి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. ఆదివారం బాలుర విభాగంలో పోటీలు నిర్వహించగా, 30జట్లు పాల్గొంటున్నాయి. విజేత జట్టుకు మొదటి బహుమతిగా రూ.50వేలు, ద్వితీయ బహుమతిగా రూ.35వేలు, తృతీయ బహుమతిగా రూ.15వేలు అందించనున్నారు. అలాగే శనివారం బాలికల విభాగంలో పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతిగా రూ.40వేలు, ద్వితీయ బహుమతిగా రూ.25వేలు, తృతీయ బహుమతిగా రూ.15వేలు, షీల్డ్‌లు అందించనున్నామని నిర్వాహకులు గొల్ల రాజేశ్‌యాదవ్, వడ్ల బాలరాజు, ఫారూఖ్ తెలిపారు.

విజేత మరికల్ ..

వాలీబాల్ పోటీల్లో బాలికల విభాగంలో మొదటి బహుమతిని వీబీఆర్ స్పోర్ట్స్ గెలుచుకోగా, ద్వితీయ బహుమతిని విజయవాడ జట్టు, తృతీయ బహుమతిని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ గెలుపొందాయి. విజేతలకు బీఆర్ఎస్ నాయకుడు హన్మిరెడ్డి, ఉమ్మడి జిల్లా వాలీబాల్ కార్యదర్శి చెన్నవీరయ్య బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాసులు,మతీన్, వెంకటేశ్‌గౌడ్, నర్సింహులు, నిర్వాహకులు రాజేశ్, బాలరాజు, ఫారుఖ్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

కవాతు చేస్తున్న కేంద్ర సాయుధబ లగాలు

ఊట్కూర్, ఏప్రిల్ 21: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండలంలోని నాగిరెడ్డిపల్లి, మల్లేపల్లి గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలు (ఐటీబీపీ) ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించాయి. కార్యక్రమంలో ఊట్కూర్, నర్వ మండల పోలీసులు పాల్గొన్నారు.

ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయాలి

కోస్గి, ఏప్రిల్ 21: మండల కేంద్రంలోని బొల్వనిపల్లి, పీసీతండాలో ఆదివారం కేంద్ర సాయుధ బలగాలు, పోలీసులు కవాతు నిర్వహించినట్లు ఎస్సై శేఖర్ గౌడ్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు నిర్వహించామన్నారు.

గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

ఊట్కూర్, ఏప్రిల్ 21: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎంపీపీ మణెమ్మ అన్నారు. ఆదివారం మండలంలోని అమీన్‌పూర్‌లో కాంగ్రెస్‌పార్టీ పోలింగ్ బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు యజ్ఞేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, సత్యనారాయణరెడ్డి, లింగం, అశోక్ పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

కోస్గి, ఏప్రిల్ 21: అక్రమంగా తరలిస్తున్న మద్యంను టాస్క్‌ఫోర్స్‌లు పోలీసులు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం కోస్గి శివారులో తనిఖీలు చేస్తుండగా కుమ్మరి చంద్రప్ప అనే వ్యక్తి కోస్గి నుంచి ముక్తిపాడు గ్రామానికి అక్రమంగా 19.77లీటర్ల మద్యం తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. కోస్గి ఎస్సై శేఖర్‌గౌడ్ విచారణ చేసి కుమ్మరి చంద్రపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఎర్రగట్టుతండాలో తాగునీటి తంటాలు

- మూడు నెలల కిందట కాలిపోయిన మోటర్
- మరమ్మతులను పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో ప్రజలు

ట్యాంకర్ వద్ద తాగునీటి కోసం తోసుకుంటున్నత ండావాసులు

హన్వాడ, ఏప్రిల్ 21: మండలంలోని ఎర్రగట్టుతండాలో గిరిజనులు తాగునీటి కోసం నిత్యం అవస్థలు పడుతున్నారు. 300జనాభా ఉన్న ఈ తండాలో రెండు బోర్లు ఉన్నాయి. మూడు నెలల కిందట ఒక మోటర్ కాలిపోయింది. ఉన్న ఒక్కబోరులో నీళ్లు తక్కువగా వస్తుండడంతో అవి సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతు చేయాల్సిన బోరు గురించి అధికారులెవరూ పట్టించుకునేవారు కరవయ్యారు. తాగునీటి ఇబ్బందులు తీవ్రమవడంతో ఉదయం ట్యాంకర్ ద్వారా నీరందిస్తుండగా గిరిజనులు తోపులాడుతున్నారు. ఇప్పటికైనా అధికా టరులు స్పందించి నీటి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హైదరాబాద్‌లో ఆర్థికంగా స్థిరపడడానికి అద్భుత అవకాశం కష్టపడి పనిచేసే వారికి మంచి సంపాదన, ఫ్రీ వసతి + భోజనం కలదు. ఫోన్: 8121748850
NT-340525

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

ప్రకటన
క్లాసిఫైడ